https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
గురువారం / మార్చి 02 / 2023
https://vijayamdaily.com





# 'కందాళ''కు పరీక్షేనా..?

- మలి విజయం వైపు ఎమ్మెల్యే అడుగులు
- సొంత డబ్బులతో అభివృద్ధి పనులు
- జననేతగా గుర్తింపు..
- స్వంతపార్టీలో ఇంటి పోరుతో సతమతం
- తుమ్మల నుంచి విపరీతమైన పోటీ

2లో..

(కూసుమంచి -విజయం న్యూస్)

పాలేరు నియోజకవర్గంలో అపర ధానకర్ణుడిగా పేరు సంపాదించుకున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మరోసారి విజయం కోసం అడుగులు వేస్తున్నారు.. అందుకోసం ముందునుంచే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. అనేక సేవా కార్యక్రమాలను అందిస్తూ పేదప్రజలకు దగ్గరవుతున్నారు. పలు శుభకార్యాలకు వెళ్తూ ప్రతి ఒక్క కుటుంబానికి దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఇంటింట జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కుల మత భేదాలు లేకుండా అందర్నీ అప్యాయంగా పలకరిస్తూ మీలో నేను ఒకడ్ని అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో పాటు యువకులను ఆకట్టుకుంటున్నారు. గుడ్లకు, బడ్లకు మస్తుగా పైసలు ఇస్తూ అన్ని మతాల ప్రజలను ఆకట్టుకుంటున్నారు.

### రేవంత్ రెడ్డి సభపై దాడి
# అమానుషం

- ఖండించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పై దాడి చేయడం అప్రజాస్వామికం
- దాడులకు పాల్పడిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి

4లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి భూపాలపల్లి లో మంగళవారం నిర్వహించిన హాత్ సే హాత్ జోడో కార్నర్ మీటింగ్ సభ పై బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్పడిన దాడిని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క బుధవారం తీవ్రంగా ఖండించారు. ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై జరిగిన దాడి అప్రజాస్వామికమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయ పార్టీ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించుకునే



# కమాన్ గుసగుస..!



## ఇల్లెందులో సీక్రెట్ రాజకీయం

- ఇటీవల శీనన్నను కలిసిన బీఆర్ఎస్ నాయకులు
- షర్మిలకు టచ్‌లో మరికొందరు

2లో..

(ఇల్లెందు- విజయం న్యూస్):

ఇల్లెందులో అన్యోన్య రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రోజురోజుకు గులాబీ పార్టీకి నాయకులు షాక్ ఇస్తున్నారు. కారు దిగేందుకు పరోక్షంగా చాలామంది సన్నద్ధమవుతున్నారంటూ తెలుస్తుంది. ఇటీవల కీలక టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, షర్మిలను కలిసినట్లు నియోజవర్గ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంపై ప్రత్యేక కథనం...

ఇల్లెందు రాజకీయాల్లో వాడి వేడి రగులుకుంటుంది బీఆర్ఎస్ పాత్ర పోషించే నాయకులు అసంతృప్తి నాయకుడు శ్రీనివాస్ రెడ్డికి చాలామంది టచ్ లో ఉన్నట్లు ఇల్లెందు నియోజకవర్గ ప్రచారం జరుగుతుంది. మరికొందరు.



# "కందాళ"కు పరీక్షే నా..?

**మొదటి పేజీ తరువాయి..**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలుండగా మూడు మాత్రమే జనరల్ స్థానాలు అందులో పాలేరు నియోజకవర్గం ఒకటి. దీంతో అందరి చూపు ఇటువైపు పడింది. 2018 ఎన్నికల్లో కందాళ ఉపేందర్ రెడ్డి కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి సీనియర్ రాజకీయ నేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై విజయం సాధించారు. అనంతర పరిణామాల నేపథ్యంలో కందాళ ఉపేందర్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో పాలేరు నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారి బిఆర్ఎస్ బలమైన శక్తిగా అవతరించింది. కందాళ చేయూత పేరుతో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పాలేరు నియోజకవర్గంలో మృతి చెందిన ప్రతి కుటుంబానికీ రూ. 10 వేల చొప్పున అర్థిక చేయూతనందిస్తున్నారు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి. అలాగే గుడ్లు, చర్చలు, మసీదుల నిర్మాణానికి లక్షలాది రూపాయలు అందిస్తున్నారు. విద్యార్థుల చదువులకు లక్షల రూపాయల సాయం అందిస్తున్న ఎమ్మెల్యే, విద్యార్థుల విదేశి పర్యటనలకు కూడా స్వంత ఖర్చులను అందిస్తున్నారు..లక్షలాధి రూపాయల వెచ్చించి నిరిధ్యోగులకు ఉచిత కోచింగ్ సెంటర్ నిర్వహించారు. వారికి కావాల్సిన మెటీరియల్ అందజేశారు. అక్కడ కోసింగ్ పొందిన అనేక మంది పోలీసు ఉద్యోగాల్లో ఎంపికయ్యారు. ఎంపికైన వారి కోసం ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చేశారు. అంతే కాకుండా అనేక మంది పేద విద్యార్థులను ఉన్నత చదువులు చదివిస్తున్నారు. తక్షణ వైద్యం అందించేందుకు గాను అంబులెన్స్ లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నిధులు కాకుండా తన సొంత డబ్బులు వెచ్చించి రహదారి మరమ్మత్తు పనులు చేపడుతున్నారు.

**గుడ్ మార్నింగ్ 'పాలేరు'తో ప్రజల్లోకి**

అతి తక్కువ సమయంలోనే ఎన్నికలు ముంచుకొచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి జనంలోకి వెళ్లేందుకు సిద్దమైయ్యారు. గ్రామగ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే, మరింతగా ప్రజలకు చేరువకావాలనే ఆలోచనతో గుడ్ మార్నింగ్ పాలేరు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇటీవల గుడ్ మార్నింగ్ పాలేరు పేరుతో నియోజకవర్గంలో పర్యటించి సమస్యలను తెలుసుకొని తక్షణమే అక్కడికక్కడే పరిష్కారం చూపుతున్నారు. ఏ మాత్రం సమయం దొరికినా ప్రజల మధ్యనే ఉండేందుకు ప్రయత్నిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఒకప్పుడు కాంట్రాక్టర్ గా ప్రజల్లోకి వెళ్లిన



కందాళ ఉపేందర్ రెడ్డి ఇప్పుడు జన నేతగా ఎదిగారు. ఆనాడే బలమైన నేతను ఢీకొని విజయం సాధించిన కందాళకు మలి విజయం సాధించడం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే బీఆర్ఎస్ లో వర్గపోరు, టిక్కెట్ స్పష్టత లేకపోవడం, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి రావడం, గెలిపించిన వారికి చెప్పకుండా పార్టీ మారడం, ప్రస్తుతం కాంగ్రెస్ వాళ్ళకే పనిచేస్తున్నారనే ఆరోపణలు రావడం, ఆ నలుగురికే ప్రాధాన్యత కల్పించడం వల్ల ప్రజల్లో, బీఆర్ఎస్ పార్టీలో కొంత వ్యతిరేక ఉందనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో గెలుపు అంత ఈజీ కాదని స్పష్టంగా తెలుస్తుంది. ఇదే గ్రహించిన ఎమ్మెల్యే కందాళ ఇప్పటినుంచే ప్రజల్లోకి వెళ్తున్నారు. ఎవరు పిలిచినా పలుకుతున్నారు. ఎవర్ని కాదనకుండా నొప్పించకుండా పనిచేస్తున్నారు. ఇక సేవా కార్యక్రమాలైయితే లెక్కలేదు. అందినకాడికి సహాయం అందిస్తూ వస్తున్నారు. ఒక వైపు ఆయన, మరో వైపు భార్య ఇరువైపులా పాలేరు నియోజకవర్గాన్ని చుట్టుముట్టేస్తున్నారు. ప్రజలందర్ని కలుస్తున్నారు. ఇప్పటి నుంచే ఓట్ల అభ్యర్థనలో పడ్డారు.

**స్థానికత పేరుతోనే ప్రజల్లోకి**

పాలేరు నియోజకవర్గాన్ని ఇప్పటి వరకు ఎప్పుడు స్థానికులకు అవకాశం రాలేదని, తన స్వంత నియోజకవర్గంలో ప్రజలందరు చక్కని అవకాశం కల్పించి స్థానికుడ్ని గెలిపించారని, నా ప్రజలందరికి, నా కుటుంబ సభ్యులకు ఏం చేయాలన్న వెనకడుగు వేసేదే లేదని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. నేను స్థానికుడ్ని ఎప్పుడైనా కలుస్తాను, ఎవరికైనా అందుబాటులో ఉంటాను, నన్ను కలిసేందుకు పైరవీలు అవసరం లేదు, కానీ కొందర్ని కలవాలంటే వారు ఎక్కడుంటారో తెలియదు..? ఎప్పుడు వస్తారో తెలియదు.. కలవాలంటే నాయకుల పైరవీతో వెళ్లాలి అది మనకు అవసరమా, మన బిడ్డను గెలిపించండి అంటూ స్థానికతను ఆధారంగా చేసుకుని కందాళ పాలేరు ప్రజల్లో మన అనే స్వంత ఫీలింగ్ ను తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. సెంటిమెంట్ ను రగిలించే ప్రయత్నంలో నిమగ్నమైయ్యారు. తద్వారా మరోసారి విజయం సాధించే అవకాశం ఉంటుందని కందాళ ఉపేందర్ రెడ్డి భావిస్తున్నారు. ఎందుకంటే పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేసే వారిలో తుమ్మల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, వైఎస్ షర్మిళ, కొండపల్లి శ్రీధర్ రెడ్డి ప్రస్తుతం రేసులో ఉన్నారు. వారు నలుగురు బయటవారే కావడం గమనర్హం. అదే కందాళ ఉపేందర్ రెడ్డికి కలిసివచ్చే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే అసలు కందాళ ఉపేందర్ రెడ్డిది పాలేరు నియోజకవర్గమే కాదని, ఆయన తల్లిదండ్రులది సూర్యపేట జిల్లా కోటపాడు అంటూ వ్యతిరేక వర్గీయులు బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు. అది కూడా కొంత మైనస్ కావోచ్చు. ఇదిలా ఉంటే సీపీఎం తరుపున తమ్మినేని వీరభద్రం పోటీ చేస్తే పాలేరు నియోజకవర్గ స్థానికుడు తమ్మినేని అవుతారు. ఆయనది ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామ నివాసి అవ్వడంతో స్థానికత అనే పదానికి తెరపడే అవకాశం ఉంది.

**- సరైనా ప్రత్యర్థి లేకపోవడం ప్లస్సేనా..?**

పాలేరు నియోజకవర్గం అంటేనే కాంగ్రెస్ కు కంచుకోట. 14సార్లు ఎన్నికలు జరిగితే అందులో 10సార్లు కాంగ్రెస్, సీపీఎం రెండు సార్లు, సీపీఐ, జనతా విజయం సాధించాయి. రెండు సార్లు ఉప ఎన్నికలు జరగ్గా కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీ ఒకొక్క సారి విజయం సొంధించాయి. కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికీ ఖచ్చితమైన ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ నాయకత్వ లేమి పెద్ద మైనస్ గా మారింది. ఉన్న వారిలో వర్గపోరు కందాళ ఉపేందర్ రెడ్డి కి కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు. ఇటీవల నియోజకవర్గాన్ని అంటి పెట్టుకొని తిరుగుతున్న రాయల నాగేశ్వరరావు, మద్ది శ్రీనివాస్ రెడ్డి, మాదవిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా ఉంటారా లేక మరో అభ్యర్థిని దిగుమతి చేసుకుంటారో వేసి చూడాల్సిందే. ఇక దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి కుమార్తె, వైఎస్ ఆర్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తానంటూ ప్రకటించి క్యాంపు కార్యాలయం కూడా ప్రారంభించారు.వైఎస్ఆర్ అభిమానులు, కాంగ్రెస్ క్రాస్ ఓటింగ్ పైనే ఆశలు పెట్టుకున్న షర్మిల బంగపడక తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అభ్యర్థులు ఎవరైనా అనూహ్య మార్పులు సంభవిస్తే తప్ప ప్రస్తుతం కందాళ ఉపేందర్ రెడ్డి కి ప్రజల్లో కొంత వ్యతిరేకత తగ్గిందని ప్రజలు చెబుతున్నారు. అదే కందాళ కు ప్లస్ గా మారింది. చూద్దాం రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందో..?

# కమాన్ గుసగుస..!

టివైఎస్ఆర్సిపి షర్మిలకు టచ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కీలక బి ఆర్ ఎస్ నాయకులు రేవంత్ రెడ్డిని కలిసినట్టు నియోజవర్గ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. అందుకు కారణాలు తెలియాల్సి ఉంది.. ఏది ఏమైనప్పటికీ ఇల్లందు నియోజకవర్గంలో పరిణామాలు రోజురోజుకు మారుతున్నాయి . రానున్న రెండు మూడు నెలలు మరింత తీవ్ర ధూపం దాల్చే అవకాశం ఉంది. శ్రీనివాస్ రెడ్డి టీ వైఎస్ఆర్సిపి, కాంగ్రెస్ ఎందుకు ముగ్గు చూపుతున్నారనేది స్పష్టంగా తెలియాల్సి ఉంది.

**- " గులాబీ నుండి మరికొందరు"**

మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డి బీజేపీలోకు వెళుతున్నట్టు జోరుగా చర్చ జరుగుతుంది. ఇల్లెందు నియోజకవర్గంలో ఆయనకు బలమైన కేడర్ ఉంది . ఆయన నమ్ముకున్న వ్యక్తి ఆయన కోసం ఎదురు చూస్తున్నాడు ఎటు వైపు వెళ్తే అటువైపు వెళ్లేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాడు. ఎన్నికలు దగ్గర పడడంతో రాజకీయ వేడి ఇల్లెందు నియోజకవర్గంలో రగులుకుంటుంది

**- " శ్రీనివాస్ రెడ్డి ఎటువైపు "...**

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటివరకు ఏ నిర్ణయం తీసుకోలేదు. బీఆర్ఎస్ లో కొనసాగుతున్నారు. భవిష్యత్తులో కూడా బీఆర్ఎస్ లో ఉంటానని స్పష్టం చేస్తున్నారు. రాబోయే ఎన్నికలు దగ్గర పడడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయ ఉత్కంఠ నెలకొంది ఆయన నమ్ముకున్న కొంతమంది నేతలు ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏది




ఏమైనాప్పటికీ తను నమ్ముకున్న వాళ్ళకు అన్యాయం చేయడని అందరు భావిస్తున్నారు. ఈ రాజకీయ చర్చ నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతుంది

**- "మరో రెండు నెలలు భవిత్వం"..?**

రాజకీయ మార్పులు మరో రెండు నెలలు పూర్తిగా మారనున్నాయి. కీలక నేతలు బీఆర్ఎస్ ను అంటి పెట్టుకుని ఉంటున్నారు తప్ప చాలామంది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నటిస్తున్నారు. అసెంబ్లీ రద్దు చేస్తే పరిణామములు పూర్తిగా మారనున్నాయి. అదేవిధంగా చాలామంది బీఆర్ఎస్ నేతలు ఏ నిర్ణయం తీసుకునేందుకు ఆలోచిస్తున్నారు. రెండు మూడు నెలలు తదుపరి ప్రకటన చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆ కోవలేనే ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా చాలామంది నియోజకవర్గ నాయకులు కాచుకుని కూర్చున్నారు.

**- " రేవంత్‌ను కలవడం వల్ల ప్రాధాన్యం ఏమిటి"...?**

పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ఇల్లెందులోనీ పలువురు బీఆర్ఎస్ నాయకులు కలవడం వల్ల తీవ్రంగా నియోజవర్గం వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. అదేవిధంగా మరికొందరు షర్మిలకు టచ్ లు ఉండవు విశేషం. ఈ పరిణామాలపై రాజకీయ ఉత్కంఠ ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా జోరుగా చర్చ జరుగుతుంది. సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఏది ఏమైనప్పటికీ రాబోయే రెండు నెలల్లో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. ప్రజల ఉత్కంఠకు తెరపడాలంటే మరో రెండు నెలలు వేచి చూడాల్సిన అవసరం ఉంది.

## ఆపద్బాంధవుడు

# హరికృష్ణ

### మానవత్వం చాటుకున్న మంచి మనిషి చేసేది చిరు వ్యాపారి సేవలో పెద్దమనసు



**(ఇల్లెందు-విజయం న్యూస్)**

ఆయన ఒక సాధారణ కూరగాయల వ్యాపారి తాను సంపాదించిన దాంట్లో నిరుపేదలకు సహాయం చేయాలని తపన నిలువెత్తన ఉంటుంది. గత కొన్ని సంవత్సరాలుగా తనకు తోచిన సహాయాన్ని పేదలకు నిరుపేదలకు అందిస్తూ వస్తున్నారు ఇప్పటికి చాలామంది ఆయనను ఆపద్బాంధవుడిగా దేవుడిగా చూస్తున్నారు కరోనా విపత్కర కాలంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ మొత్తానికి ఉచితంగా కూరగాయలు అనేకసార్లు పంపిణీ చేసిన ఘన చరిత్ర ఆయనదే. విజయం ఇల్లెందు: ఇల్లందు పట్టణము కు చెందిన కూరగాయల వ్యాపారి బి ఆర్ ఎస్ ఉపాధ్యక్షుడు  పెండ్యాల హరికృష్ణ తనకు ఉన్నదాంట్లో పేదలకు పంచుతూ ఆదుకుంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎంతోమంది పేద, యువత ,వృద్ధులు విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసి వారి హృదయాల్లో సుస్థిర స్థానమును సంపాదించుకున్నారు. అనారోగ్యంతో ఉన్నవారికి వైద్యం ఖర్చుల నిమిత్త తన వంతు ఆర్థిక సహాయం చేశారు .మృతి చెందిన కుటుంబాలకు పరామర్శించడమే కాకుండా ఆర్థిక సహాయాన్ని అందజేసి వారికి భరోసా కల్పించారు. కరోనా విపత్కరకాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తన మిత్ర బృందంతో కలిసి వందలాది కుటుంబాలకు నిత్యవసర సరుకులతో పాటు కూరగాయలను ఉచితంగా పంపిణీ చేసి ఆదుకున్నారు. ఇల్లందు పట్టణంలో పెండ్యాల హరికృష్ణ అంటే తెలియని వారు ఉండరు. సహాయం కోసం తన వద్దకు వచ్చిన వారిని ఒట్టి చేతులతో వెనక్కి పంపిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. నిస్వార్థంగా తాను చేసే సేవ కార్యక్రమాలను ప్రజలు ఎందరో అభినందిస్తున్నారు.   సర్కార్ విద్యాసంస్థల్లో స్టడీ మెటీరియల్ కొనుగోలుకు ఆర్థిక స్తోమత లేని ఎంతోమంది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు . రాజకీయంలోనూ తాను నివసించే వార్డులో తన అభిమానులు ఎందరో ఉన్నారు . ఆయన కుటుంబానికి వార్డులో మంచి గుర్తింపు ఉంది. ఇటీవల రెండు రోజుల క్రితం కాలేయ వ్యాధితో తీవ్ర అస్వస్థతకు గురైన ఆటో డ్రైవర్ ఆలూరు హరి కుమార్ మాదిగ కి రూ లమ్మ 5000 ఆర్థిక సాయం చేసి సేవ దృక్పథాన్ని చాటుకున్నాడు.

# గడపాగడపకు కాంగ్రెస్

### ప్రజా సమస్య తెలుసుకుంటాం
### ప్రజలకు అండగా నిలుస్తాం
### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ, పీసీసీ మెంబర్ రాయల
### కూసుమంచి మండలం గైగొళ్ళపల్లి పంచాయతీలో హాత్ సే హాత్ యాత్ర

**కూసుమంచి, మార్చి 1(విజయం న్యూస్):-**

హాత్ సే హాత్ యాత్రలో భాగంగా ప్రతి ఇంటిని ప్రతి గడపను తడతామని ప్రతి సమస్యను తెలుసుకుంటామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళా దుర్గా ప్రసాద్, పీసీసీ సభ్యులు అన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం, టీపీసీసీ, సీ ఎల్పీ సూచన మేరకు బుధవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం గైగొళ్ళపల్లి పంచాయతీలో హాత్ సే హాత్ యాత్ర ను ప్రారభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొని హాత్ సే హాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలిసి కాంగ్రెస్ జెండా ఊపి యాత్రను  ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాత్ యాత్ర ను ప్రారంభించిందని తెలిపారు. జోడో యాత్ర స్ఫూర్తితో హాత్ సే హాత్



యాత్ర ను విజయవంతం చేస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో ప్రజలు విసుగు చెందారని యావత్ భారతదేశం కాంగ్రెస్ వైపు చూస్తుందని అన్నారు. నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్,గ్యాస్, విద్యుత్ ఛార్జీలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయని, దీంతో సామాన్యులు బతకలేని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరి విమర్శలు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపించారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను కెసిఆర్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని, రాష్ట్రాన్ని ఆగం చేసింది కాక దేశాన్ని ఉద్ధరిస్తానని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. యావత్ ప్రజానికం మోడీ, కెసిఆర్ మాటలను నమ్మే పరిస్థితి లేదని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తయారు చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల కరపత్రాలను  పంచిపెట్టారు.ఈ  కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, మండల నాయకులు పి. అంజయ్య, యడవల్లి రాంరెడ్డి, మంకెన వాసు, బానోతు రాములు నాయక్, బొంగా నాయక్ , బెల్లి శ్రీశైలం, జెరిపోతుల అంజిని, బచ్చలి



కూర నాగరాజు కుమార్, యడవల్లి నాగరాజు, బోయిన వేణు, రామయ్య, మల్లన్న, కృష్ణయ్య, పెద్దిరెడ్డి, ఉపేందర్, రాజు, దామోదర్ రెడ్డి, దాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదరణ తట్టుకోలేకనే దాడులు

### అధికారం ఎవరి సొత్తూ కాదు
### రేవంత్ రెడ్డి పై దాడి అమానుషం
### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
### జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం



**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ యాత్ర కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే టీఆర్ఎస్ అల్లరి ముకలు దాడులకు పాల్పడుతున్నాయని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. జయశంకర్ భూ పాలపల్లి జిల్లాలో రేవంత్ రెడ్డి యాత్రకు భంగం కలిగించేందుకు స్థానిక ఎమ్మెల్యే తన టీఆర్ఎస్ రౌడీలతో దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఇందుకు నిరసనగా బుధవారం ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో కెసిఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... అధికారం ఉందని దాడులకు చేయడం సిగ్గు మాలిన చర్య అని అన్నారు. అధికారం ఎవరి సొత్తూ కాదని హితవు పలికారు. అధికారం ఉంటే అభివృద్ధి చేయాలి కానీ దాడులు చేయించడం ఏంటని ప్రశ్నించారు.యావత్ దేశం మార్పు కోరుకుంటుందని అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించడం తప్పు గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎవరెన్ని దాడులు చేసిన మడమ తిప్పే సంస్కృతి కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు లేదని సమస్య ఉన్నచోటే ఎదురొడ్డి పోరాడుతామని హెచ్చరించారు.కాంగ్రెస్ పై టొమాటో, చెప్పులు కాదు మానవ బాంబ్ లతో దాడి చేసినా ప్రజా సమస్యలపై పోరాటం ఆపదని ఈ సంస్కృతి దివంగత నేత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ నుండి నేర్చుకున్నామని తెలిపారు.అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు మహ్మద్ జావేద్,పాలేరు నియోజకవర్గ పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరావులు మాట్లాడుతూ ఇటువంటి దాడులు పునరావృతం అయితే బి ఆర్ ఎస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,నగర కాంగ్రెస్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు,నగర మైనారిటీ,ఓ బి సి సెల్ అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్,బాణాల లక్ష్మణ్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఏలూరి రజని,నగర మహిళా కాంగ్రెస్ నాయకులు పుష్ప, భూక్యా బాలాజీ, జిల్లా ఓ బి సి సెల్ నాయకులు బోయినపల్లి వేణు,నగర కాంగ్రెస్ నాయకులు సంపటం నరసింహారావు,పూర్ణ, శంకర్ నాయక్,గడ్డం వెంకటయ్య,తవిడబోయిన రవి,నూకారపు వెంకటేశ్వేరారావు, జహీర్,, వాసిమ్, మహమూద్, గౌస్, ముజాహిద్దీన్, బచ్చులకూర నాగరాజు, జెరరిపోతుల అంజనీకుమార్, మోహన్, గాదర్ బాబు, యడవల్లి నాగరాజు, నగేష్, రియాజ్, కళ్యాణ్, పేరం యశ్వంత్, సాయి, హరి నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కోడి లింగయ్య సేవలు అభినందనీయం

### మేకల మల్లిబాబు యాదవ్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

కోడి లింగయ్య తన 37 సంవత్సరాల ఉద్యోగ బాధ్యతలలో ఎంతో హుందాగా నీతిగా నిజాయితీగా సేవలు చేసి, సుదీర్ఘ కాలం పాటు  ఉద్యోగ సంఘాలకు నాయకత్వం వహించారని, ఎంతోమంది కలెక్టర్ల ప్రశంసలు పొందారని, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కొనియాడారు. ఈరోజు ఎన్జీవోస్ ఫంక్షన్ హాల్, ఖమ్మంలో ఆర్ ఐ  వెంకన్న అధ్యక్షతనజరిగిన కోడి లింగయ్య పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్ కోడి లింగయ్య దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా రెవెన్యూ శాఖలో  ఉన్నతాధికారుల వద్ద ఎప్పుడూ మాట పడకుండా, మచ్చ లేకుండా అందరి ప్రశంసలు పొందిన వ్యక్తిగా నిలిచిపోయారని, ఉద్యోగ సంఘాలకు నాయకుడిగా ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే వారని, ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు, యాదవ కుల బాంధవులు, రాజకీయ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# యూపీ యువకుడికి ప్రాణం పోసిన మంత్రి

## ఖమ్మం సర్కారు దవాఖానాలో అరుదైన గుండె వైద్యం..

## సర్కారు దవాఖానాలో ఉచితంగా కార్పోరేట్ స్థాయి ఖర్చుకల్గిన వైద్యసేవలు.

## మంత్రి పువ్వాడ అజయ్‌కి అభినందనలు తెలిపిన బీఆర్ఎస్ నేతలు, వైద్యులు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యువకుడికి తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రాణం పోశారు.. ప్రభుత్వాసుపత్రిలో అరుదైన గుండె శాస్త్రచికిత్స చేయించి యూపీ యువకుడి ప్రాణాలను కాపాడి దేవుడైయ్యారు.. దీంతో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రభుత్వాసుపత్రి వైద్యులు, యూపీ రాష్ట్రానికి చెందిన యువకుడి బంధువులు మంత్రికి అభినందనలు, ధన్యావాదాలు తెలిపారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే యూపీ రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ యువకుడు నౌషత్‌ఆలం ఖమ్మంలోని38వ డివిజన్లో టైలర్ వృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నాడు..గుండె సంబంధిత వ్యాధితీవ్రత పెరగడంతో. బీఆర్ఎస్ సీనియర్ నేత షౌఖత్‌అలి, ఖమ్మంజిల్లా ముస్లీం మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్‌లు కలిసి ప్రాథమిక చికిత్సను ప్రైవేటు వైద్యశాలలో అందించారు.. అనంతరం ఈ యువకు



డికి ఎలాంటి తెలంగాణకు చెందిన ఆధార్ కార్డులు ధృవపత్రాలు లేనందున ఈవిషయాన్ని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్ళారు.. ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్కారు దవాఖానాలో చేర్పించారు.. తక్షణమే స్పందించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ యుపి యువకుడి ప్రాణాలు కాపాడాలని, అతనికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యఅధికారులకు ఆదేశించారు.. దీంతో యూపీ యువకుడి ప్రాణాలు నిలిపిన ప్రాణదాతగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిలిచారని బారాస ముస్లిం మైనార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ తాజుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు షౌఖత్ అలిలు పేర్కొన్నారు...ప్రస్తుతం ఆ యువకుడికి యాంజియోగ్రామ్ చికిత్స విజయవంతమైంది. ఆయువకుడికి ముగ్గురు పిల్లలు ఉన్నారు..ఖమ్మంకు పొట్టకూటికోసం వచ్చి జీవనం కొనసాగిస్తున్నాడు..ఆకుటుంబాన్ని కాపాడిన మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్‌కి డివిజన్ బారాసా కార్పొరేటర్ అలియా షౌఖత్ అలీ, డివిజన్ నేతలు, బారాసా నేతలు శాధీఖాన డైరెక్టర్ సలీం అహ్మద్, నగర ప్రధాన కార్యదర్శి ఇషాఖ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, షాధిఖానా డైరెక్టర్ సయ్యద్ అక్రమ్ ఆలి, బారాసాపార్టీ వన్ టౌన్ యూత్ అధ్యక్షులు తౌసిఫ్ (బాబి), డివిజన్ అద్యక్షులు సయ్యద్ అఫ్సర్, కఫీల్, ఇజ్ హర్, మోసిన్, అబ్దుల్ ఖయ్యుమ్ బాధితకుటుంబ సభ్యులు మంత్రి ఖాన్‌కి రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

# మరోసారి సామాన్యుల నడ్డి విరిచిన కేంద్రం

**- వంట గ్యాస్ పై రూ.50 పెంచడం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

కేంద్ర ప్రభుత్వం మరోసారి గ్యాస్ ధర రూ.50 పెంచడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.ఒకవైపు చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకు వస్తుంటే, ఇటు వంట గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు మరింత భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.నిత్యావసరం అయిన వంట గ్యాస్ పై మళ్ళీ రూ.50 పెంచి సామాన్యుల నడ్డి వీరిచే కార్యక్రమాన్ని ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిందని, ఇది సరైన చర్యకాదన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన నాడు రూ.460 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు రూ.1160 కి తీసుకొచ్చారని, మార్చ్ 8వ తేదిన మహిళా దినోత్సవం ఉందని వారందరికీ బహుమతిగా మోడీ ప్రభుత్వం వారి నడ్డి వీరిచే కార్యక్రమం చేపట్టారని ధ్వజమెత్తారు.దేశంలో ఉన్న అన్ని కట్టేల పొయ్యి ఉన్న స్థానంలో గ్యాస్ సిలిండర్ లు ఇస్తాం అని చెప్పిన మోడీ అందరికీ ఇచ్చినట్టే ఇచ్చి దాని ధరలను మూడు ఇంతలుగా పెంచి మహిళల కళ్ళలో కారం కొట్టి కన్నీళ్లు తెప్పిస్తున్నారని ధ్వజమెత్తారు.గడియకోసారి పెరుగుతున్న గ్యాస్ ధరతో దేశప్రజలకు గుండె దడ వస్తోందని, ప్రధానమంత్రి మోదీ అస్తవ్యస్త ఆర్థిక విధానాలతో వంట గదుల్లో మంట పుట్టిందని, ఇవాళ ప్రపంచంలోనే అత్యధిక రేటుకు వంట గ్యాస్ అమ్ముతున్న ప్రభుత్వంగా ప్రపంచ రికార్డ్ సృష్టించిందని విమర్శించారు.



## చిన్నారిని ఆశీర్వదించిన ప్రముఖులు

**ఏన్కూరు, మార్చి 1(విజయం న్యూస్)**

ఏన్కూరు మండలం టి.యల్ పేట గ్రామానికి చెందిన జుజ్జూరి ముఖేష్, హారిక దంపతుల కుమారుడు చిన్నారి సాయి దక్షిత్ అగస్త్య ను బుధవారం పలువురు ప్రముఖులు ఆశీర్వదించారు. అన్నప్రాసన కార్యక్రమానికి హాజరైన వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి, సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, తహసిల్దార్ ఖాసీం, ఎండిఓ అశోక్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొవ్వూరి నాగేశ్వరరావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, ఏన్కూర్ ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి, సర్పంచ్ భానోత్ వీరభద్రం నాయక్, రాంబాబు, మల్లేశ్వరరావు తదితరులు చిన్నారిని ఆశీర్వదించారు.

## రేవంత్ రెడ్డి సభపై దాడి అమానుషం

(మొదటిపేజీ తరువాయి..)

హక్కు భారత రాజ్యాంగం ఇచ్చిందన్నారు. భౌతిక దాడులకు పాల్పడే సంస్కృతి ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్న విషయాన్ని అధికార పార్టీ నాయకులు గ్రహించాలన్నారు. దాడులకు పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలపైన దాడి జరగడం శోచనీయమని పేర్కొన్నారు. అధికార పార్టీకి పోలీసులు పక్షపాతిగా వ్యవహరించినట్లు భూపాలపల్లిలో కాంగ్రెస్ సభపై జరిగిన దాడి కనిపిస్తున్నదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికి అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని పోలీసులు గ్రహించాలని సూచించారు. పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించడం సమాజానికి మంచిది అని అన్నారు.

## నేటి నుంచి గోపాలరావుపేటలో

# తిరుకళ్యాణ వేడుకలు

### రెండు రోజుల పాటు ఉత్సవాలు

**(కూసుమంచి-విజయం న్యూస్)**

కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు పంచాయతీ శివారు గోపాలరావుపేట గ్రామంలో వేంచియున్న శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ(సంతాన సీతారామ) స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 19వ వార్షికోత్సవం సందర్భంగా తిరుకళ్యాణ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రతిష్టాపకులు ఇంటూరి శేఖర్ రావు(పోలీస్ శేఖర్) తెలిపారు. మంగళవారం విజయం విలేకరితో వివరాలను వెల్లడించారు. ఈనెల 2 నుంచి 3 వరకు రెండు రోజల పాటు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం వాస్తవ్యులైన ఎస్.బి.రఘునాథచార్యులు, జీళ్ళచెరువు వాస్తవులు ముడుంబ శ్రీమన్నారాయణ చార్యులుచే అత్యంత వైభవంగా ఈ కల్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 2న ఉదయం 5.30గంటల నుంచి విశ్వక్సేనారాధన, పుణ్యహవాచనం, నవకళశస్నపనం, స్వామి వారికి 108 కలశాలతో, పంచామతాలతో అభిషేకం, విశేష అలంకరణము, అర్చన, ఆరగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 5గంటలకు శ్రీ సుందరకాండ శ్రీనివాసరావు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణము(41 సార్లు), నామసంకీర్తన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3న ఉదయం 5గంటలకు శ్రసుదర్శన-లక్ష్మీనర్సింహహావనం, మధ్యాహ్నం 12.30గంటలకు స్వామివారి అన్నదానం, సాయంత్రం 4గంటలకు కోలాటం, చక్క భజన ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తజనమంతా తరలి రావాలని కోరారు.

# యాదాద్రికి సత్వరమే పర్యావరణ అనుమతులు ఇవ్వాలి

**-రూ. 20వేల కోట్లకు పైగా ఖర్చుతో 64.20 శాతం పనులు పూర్తి**

**- శరవేగంగా మిగతా పనులు :ఎంపీ నామ**

**- సీఎం కేసీఆర్ దూరదృష్టితో యాదాద్రి విద్యుత్ కేంద్రం శరవేగంగా నిర్మాణం**

**- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు నాయకత్వంలో కేంద్ర పర్యావరణ శాఖ అదనపు కార్యదర్శి తన్మయ్ కుమార్‌తో బీఆర్ఎస్ ఎంపీలు భేటీ**

**ఖమ్మం, మార్చి 1(విజయం న్యూస్):**

తెలంగాణలోని నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో యుద్ధ ప్రాతిపదికన శరవేగంగా నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పనులు 64.20 శాతం పూర్తయిన నేపథ్యంలో వెంటనే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు దివికొండ దామోదరావు, బడుగుల లింగయ్య యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం న్యూఢిల్లీలో నామ నాయకత్వంలో ఎంపీల బృందం కేంద్ర పర్యావరణ



శాఖ అదనపు కార్యదర్శి తన్మయ్ కుమార్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి, ప్రత్యేకించి ఒక లేఖ అందజేశారు. రూ. 29,965.48 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఇప్పటికే 20వేల కోట్లకు పైగా ఖర్చు చేసి, 64.20 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎంపీలు కేంద్రం దృష్టికి తీసికెళ్ళారు. మిగతా యూనిట్లకు సంబంధించిన అన్ని రకాల పనులు త్వరితగతిన జరుగుతున్నాయని అన్నారు. గతంలో విద్యుత్ ప్రాజెక్టు ప్రాంగణంలో ప్రాజెక్టుకు సంబంధించి ప్రజలతో బహిరంగ విచారణ నిర్వహించగా, పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరై, ప్రాజెక్టు నిర్మాణాన్ని స్వాగతించి, సంపూర్ణ మద్దతు తెలిపారని ఎంపీల బృందం అదనపు కార్యదర్శికి వివరించింది. ఈ విద్యుత్ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్ లోటు ఉండదని వివరించారు. మొదటి రెండు యూనిట్లను ఆగస్టు 2023 నాటికి, బ్యాలెన్స్ యూనిట్లను మార్చి, 2024 నాటికి పూర్తి చేసేలా తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందని నామ పేర్కొన్నారు. వీటిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పనులను పర్యవేక్షిస్తున్నారని నామ తెలిపారు. ఈ విద్యుత్ ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రజలు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో దూర దృష్టితో ఈ విద్యుత్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారని నామ తన్మయ్ కుమార్‌కు వివరించారు.

## మహా ధర్నాను విజయవంతం చేయండి

**- సయ్యద్ పాషా**


**ఏన్కూరు, మార్చి 1 (విజయం న్యూస్)**



ఈనెల మూడవ తేదీన హైదరాబాదులో జరగనున్న అగ్రిగోల్డ్ బాధితుల మహాధర్నాను విజయవంతం చేయాలని మండల అగ్రిగోల్డ్ కమిటీ అధ్యక్షుడు గార్ల ఒడ్డు గ్రామానికి చెందిన సయ్యద్ పాషా కోరారు. మండల వ్యాప్తంగా ఉన్న అగ్రిగోల్డ్ బాధితులు అధిక సంఖ్యలో ఈ మహా ధర్నాకు తరలిరావాలని, పాషా కోరారు. అగ్రిగోల్డ్ ఏజెంట్, కష్టమర్లు తరలిరావాలని పాషా తో పాటు గుమ్మడల్లి నాగేశ్వరరావు, భూమా రమేష్ కోరారు.

# పదవి ఆమెది... పెత్తనం అతడిది..!

- పాలనా వ్యవహారాల్లో జోక్యం..!
- అభివృద్ధి పనుల తీర్మానాలకు ఖరీదు..?
- పైన తెలుపు..లోన నలుపు..!
- అధికారుల నిర్లక్ష్యం..చర్యలు శూన్యం



పదవి ఆమెది..పెత్తనం అతగాడిది. తెర ముందు డాంబికాన్ని ప్రదర్శిస్తున్నా.. తెరవెనుక పెత్తన మంతా ఆయనదేననే గుసగుసలు లేకపోలేదు.చీమ చిటుక్కుమన్నా అతడికి తెలియాల్సిందే.పంచాయితీ పరిధిలో జరిగే అభివృద్ధి పనులకు అతడికి ముడుపులు చెల్లించాల్సిందే. లేదంటే బిల్లుల చెల్లింపులో జాప్యం తప్పదు. శాసనసభ్యుడి కోటా నిధులతో పంచాయితీపరిధిలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యాయి. విడిసి కొరకు సర్పంచ్ వద్దకు వెళితే ఇతగాడు బేరమాడాడని భద్రాచలం శాసన సభ్యుడి అనుచరులు వాపోతున్నారు.సదరు వ్యక్తి వ్యవహార శైలి మండల వ్యాప్తంగా చర్చకు దారి తీస్తోంది.

**ములుగు/నూగూరు,వెంకటాపురం/మార్చి 1 (విజయం న్యూస్)**

వెంకటాపురం మండలంలో 18 గ్రామపంచాయితీలు ఉన్నాయి.సగం మహిళలు సర్పంచులుగా ఉన్నారు. వీరిలో కొద్ది మంది ప్రాథమిక, సెకండరీ,మాధ్యమిక,ఉన్నత స్థాయి విద్యావంతులు ఉండడం గమనార్హం.ఉన్నత విద్యా వంతురాలు గ్రామానికి ప్రథమ పౌరురాలు అయితే అవినీతికి,బంధుప్రీతికి, ఆస్కారం లేకుండా రాజకీయాల కతీతంగా గ్రామాభివృద్ధి జరుగుతుందని ప్రజలు పట్టం కట్టారు. గద్దెనెక్కిన తర్వాత బాధ్యత దగ్గరి బంధువు చేతిలో బందీ అయిందనే ఆరోపణలు బలంగా ఉన్నాయి.కీలకమైన పాలన వ్యవహారాల్లో బంధువు రాజ్యమేలడంపై పలు విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.

**పాలనా వ్యవహారాల్లో జోక్యం.!**

ప్రజా ప్రతినిధి కాదు. నామినేటెడ్ పదవి లేదు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో సైతం అతడు హాజరవుతాడు.సభలు, సమావేశాల్లో వేదికపై దర్శన మిస్తాడు.వ్యక్తి గత పనుల నిమిత్తం పంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజల అర్జీలను తీసుకొని పని చేపిస్తానని సర్పంచ్, కార్యదర్శిని కలవనీయ కుండా వెనక్కి పంపిస్తుంటాడనే విమర్శ ఉంది.సర్పంచ్ బంధువని మొహమాటానికి ఏమీ అనలేక ఒకటికి పది సార్లు తిరగాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.పాలక వర్గ నిర్ణయాల్లో సైతం జోక్యం చేసుకుని అభివృద్ధి పనులు సజావుగా సాగనీయడనే అపవాదు ఇతగాడిపై ఉంది.

**అభివృద్ధి పనుల తీర్మానాలకు ఖరీదు..?**

పంచాయతీ నిధులతో పాటు ఎమ్మెల్యే,జడ్పిటిసి, ఎంపీటీసీ,సభ్యుల నిధులు పంచాయతీ అభివృద్ధి కోసం వినియోగించబడతాయి. ప్రజాప్రతినిధుల నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు పాలకవర్గం అనుమతితో విడిసి తీర్మానం తప్పనిసరి. మండల వ్యాప్తంగా పంచా యితీల్లో అభివృద్ధి పనులకు శాసనసభ్యులు కోటా కింద నిధులు మంజూరయ్యాయి. సర్పంచ్,ఉప సర్పంచ్, కార్యదర్శి సంతకాలతో తీర్మానం మంజూరు చేయాలి.తీర్మానం కొరకు సర్పంచ్ ను సంప్రదిస్తే అతడిని అడిగి తీసుకోమనడంతో ఎమ్మెల్యే అనుచరులు అవాక్కయ్యారని సమాచారం.అతడిని సంప్రదిస్తే తీర్మానానికి ఖరీదు కడుతున్నాడని ఎమ్మెల్యే అనుచరులు వాపోతున్నారు. గ్రామాభివృద్ధికి సహకరించవలసిన సర్పంచ్ పదవీకాలం కొన్ని నెలల్లో ముగుస్తుండడంతో ఇదే అదనుగా భావించి బాధ్యతలకు వెలకట్టడం విమర్శలకు దారి తీస్తోంది.

**పైన తెలుపు..లోన నలుపు.**

నిజాయితీపరుడైన మంచి వ్యక్తి వ్యక్తిత్వాన్ని పాలలాంటి తెల్లని మనసు కలిగిన వాడని సంబోధిస్తారు.ఇతగాడు సమాజంలో నిజాయితీ ప్రవచనాలు పలుకుతాడు. తెర వెనుక అవినీతికి పాల్పడుతు అభివృద్ధి పనుల్లో సైతం ఆమ్యామ్యాలకు అలవాటు పడ్డాడని ఆరోపణలు వస్తున్నాయి. దేహంపై ధరించే వస్త్రం మాత్రమే తెలుపు.అతని అంతరం నలుపని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం.చర్యలు శూన్యం.**

గ్రామాభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులు, ప్రజాప్రతినిధుల నిధుల ద్వారా చేపట్టే అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా సంబంధిత శాఖాధికారులు చర్యలు చేపట్టాలి.పంచాయితీ శాఖ అధికారులు పర్యవేక్షణ జరపాలి.నిధులు సక్రమంగా వినియోగం అయ్యేలా చూడాలి.పాలనలో బంధుప్రీతికి తావు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే.ప్రైవేట్ వ్యక్తుల అజమాయిషిని తగ్గించే విధంగా ఎప్పటి కప్పుడు మండల స్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు అలసత్వం వహిస్తున్నారు.ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో సైతం ప్రజాప్రతినిధుల బంధువుల ప్రాధాన్యతను తగ్గించాలి. సర్పంచ్ (బంధువు)ల పెత్తనాన్ని అడ్డుకోవాల్సిన అధికారులు వారికేమీ పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్థున్నారు. మహిళా ప్రజా ప్రతినిధుల బంధువులు ప్రజాప్రతినిధులుగా వ్యవహరించవద్దని కేటీఆర్ పలుమార్లు ఆదేశించిన మార్పు రావడంలేదు. పాలనా వ్యవహారాల్లో, సభలు,సమావేశాల్లో ప్రజాప్రతినిధుల బంధువులు కలగజేసుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు ప్రోత్సహిస్తున్న అధికారులపై పంచాయతీరాజ్ యాక్ట్ 2018 సెక్షన్ 37(5) ప్రకారం చర్యలు తీసుకోవాలి.షాడో సర్పంచుల పెత్తనాన్ని తగ్గించి అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా అధికారులు,అవినీతికి తావు లేకుండా ప్రజా ప్రతినిధులు పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యాప్రమాణాల పెంపుకు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, మార్చి 1(విజయం న్యూస్):**

విద్యా ప్రమాణాల పెంపుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తొలిమెట్టు నోడల్ అధికారులతో తొలిమెట్టు, పదో తరగతి పబ్లిక్ పరీక్షలు, క్రీడా గ్రాంట్ వినియోగం, పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్, పాఠశాల నిర్వహణ కమిటీలకు చెల్లింపులు, అభ్యాస దీపికల పంపిణీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రధానోపాధ్యాయులు వ్యక్తిగత శ్రద్ధ తో కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకు చేపట్టిన తొలి మెట్టు కార్యక్రమంలో సూచించిన స్వల్పకాలిక లక్ష్యాలను ప్రతి ఒక్క విద్యార్థి సాధించేలా కార్యాచరణ చేయాలన్నారు. ఫిబ్రవరి మాసాంతానికి ఏర్పరచిన లక్ష్యం ప్రతి ఒక్క విద్యార్థి అందుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అదనపు తరగతులు తీసుకొని, వారి విద్యా ప్రమాణాలు పెంపొందించాలని ఆయన తెలిపారు. తరగతి గదిలో సంభాషణ ఇంగ్లీషులోనే చేయాలని, దీంతో పిల్లలకు ఇంగ్లీష్ లో మాట్లాడడం సులువుగా వస్తుందని ఆయన అన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద పూర్తయిన పనులకు నిధులు విడుదల అయ్యాయని, పాఠశాల నిర్వహణ కమిటీలకు వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పనులు పూర్తయిన పాఠశాలల్లో పెయింటింగ్ పనులు చేపట్టి, పూర్తి చేయాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మన ఊరు-మన బడి కార్యాక్రమ బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందించాలని ఆయన తెలిపారు. పదో తరగతి గత సంవత్సర ఫలితాలు, ఈ సంవత్సరం ప్రి ఫైనల్ ఫలితాలపై పాఠశాలల వారిగా కలెక్టర్ సమీక్షించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ చేయాలన్నారు. ఫలితాల్లో వెనుకబడిన పాఠశాలలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, సందర్శనలు చేసి పర్యవేక్షణ చేయాలని ఆయన తెలిపారు. వెనుకబడిన విద్యార్థులను దత్తత తీసుకొని, ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అభ్యాస దీపికల పంపిణీ వంద శాతం చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలన్నారు. క్రీడా గ్రాంట్ పాఠశాలలకు మంజూరు అయినట్లు, క్రీడలకు సంబంధించి ఆయా పాఠశాలల్లోని విద్యార్థుల ఆసక్తిని బట్టి క్రీడాపరికరాల కొనుగోలు చేయాలన్నారు. క్రీడా గ్రాంటును ఇతర అవసరాలకు వాడొద్దని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో ఆన్యువల్ డే, హాస్టళ్లలో హాస్టల్ డే నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అదనపు పాఠ్య ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఇఇ నాగ శేషు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

